# విద్యావకాశాలు

## బిఎస్ఏ యూనివర్శిటీలో కోర్సులు

బి.ఎస్.అబ్దుర్ రహమన్ యూనివర్శిటీ బిటెక్/బిఆర్క్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇందులో సివిల్ మెకానికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇనుస్ట్రుమెంటేషన్, కెమికల్, ఏరోనాటికల్ ఇంజనీరింగ్, ఐటి పాలిమర్ టెక్నాలజీ, ఆర్కిటెక్చర్ కోర్సులున్నాయి.

అర్హత : 50 శాతం మార్కులతో ఇంటర్మీడియట్ పాసై ఉండాలి. దరఖాస్తులను రూ.550లు చెల్లించి స్వయంగా లేదా రూ.600లు డిడిని బి.ఎస్.అబ్దుర్ రహమాన్ యూనివర్సిటీ, చెన్నై పేరిట తీసి పంపి పొందవచ్చు. దరఖాస్తుల దాఖలుకు చివరి తేదీ 2010 మార్చి 15 వెబ్‌సైట్: www.bsauniv.ac.in



## సరోతమ్ సెక్సారియా స్కాలర్‌షిప్స్

ఇండియా, విదేశాల్లో ఉన్నత విద్య సభ్యసించాలనుకునే వారి కోసం సరోతమ్ సెక్సారియా ఫౌండేషన్ మెరిట్ జేస్ట్-లోన్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. దీని ద్వారా రూ. 10 లక్షల వరకు స్కాలర్‌షిప్ అందజేస్తారు.

**అర్హత :** మంచి అకడెమిక్ రికార్డుతో గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలి. (చివరి సంవత్సరం పరీక్షలకు హాజరవుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

**వయసు :** జనవరి 31, 2010 నాటికి 30 సంవత్సరాలు ఉండాలి.

**కావాల్సిన సర్టిఫికెట్లు :** అకడెమిక్ రికార్డుకు సంబంధించి మార్క్స్ షీట్స్ జీఆర్ఈ/జీమ్యాట్/టోఫెల్/ఐఈఎల్‌టీఎస్/గేట్/క్యాట్ స్కోర్ కార్డ్ యూనివర్సిటీ ఆఫర్ లెటర్

ఎంపిక విధానం: ప్రతిభ ద్వారా షార్ట్‌లిస్ట్ చేసిన అభ్యర్థులకు ముంబయిలో నిర్వహించే ఇంటర్వ్యూ ఆధారంగా

**దరఖాస్తు విధానం :** వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. **వెబ్‌సైట్ :** www.nsscholarship.net.

## నిట్ నుంచి ఎంబీఏ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కర్ణాటక (ఎన్ఐటీకే), సూరత్‌కల్ రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ)లో ప్రవేశం కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

**అర్హత :** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి 55 శాతం మార్కులతో ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ.

ఎంపిక విధానం: క్యాట్-2009 స్కోర్, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ **ఆధారంగా. దరఖాస్తు విధానం :** వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీంతోపాటు డైరెక్టర్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కర్ణాటక పేరిట సూరత్‌కల్‌లో చెల్లేలా తీసిన రూ. 600 (ఎస్సీ/ఎస్టీలకు రూ. 150) డీడీని జతచేయాలి.

దరఖాస్తుల స్వీకరణకు **చివరి తేదీ : మార్చి 31, 2010**

వెబ్‌సైట్ : www.nitk.ac.in

## ఐఐటీటీఎం నుంచి పీజీడీఎం

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్ (ఐఐటీటీఎం-భారత పర్యాటక మంత్రిత్వ శాఖ పరిధిలోని స్వయంప్రతిపత్తి గల సంస్థ) దేశ వ్యాప్తంగా తనకున్న క్యాంపస్‌లలో వివిధ పీజీడీఎం కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.

**ఆఫర్ చేస్తున్న కోర్సులు :** టూరిజం అండ్ ట్రావెల్ (గ్వాలియర్, భువనేశ్వర్ క్యాంపస్‌లలో) 2. ఇంటర్నేషనల్ బిజినెస్ (గ్వాలియర్, భువనేశ్వర్ క్యాంపస్‌లలో) 3. టూరిజం అండ్ లీజర్ (ఢిల్లీ క్యాంపస్‌లో) 4. సర్వీసెస్ (గ్వాలియర్ క్యాంపస్‌లో)

అర్హత : గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ (10+2+3 విధానంలో) చివరి సంవత్సరం పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు కూడా అర్హులే.

**ఎంపిక విధానం:** ఐఐటీటీఎం నిర్వహించే రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ఆధారంగా. **రాత పరీక్ష తేదీ : ఏప్రిల్ 18, 2010**

**దరఖాస్తు విధానం :** వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీంతోపాటు డైరెక్టర్ - ఐఐటీటీఎం పేరిట గ్వాలియర్‌లో చెల్లేలా తీసిన రూ.800 (ఎస్సీ/ఎస్టీ/పీహెచ్‌లకు రూ.500) డీడీని జతచేయాలి. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ: మార్చి 19, 2010

వెబ్‌సైట్: www.iittm.org.

## యూనివర్సిటీ ఆఫ్ పుణె

దిగువ కోర్సుల్లో ప్రవేశానికి యూనివర్సిటీ ఆఫ్ పుణె ప్రకటన విడుదల చేసింది.

ఎంసీఏ (అండర్ సైన్స్ ఫ్యాకల్టీ) : **అర్హత :** ఇంటర్మీడియట్‌లో మ్యాథమెటిక్స్ చదివి, ఏదైనా సైన్స్‌తో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత, ఎమ్మెస్సీ (కంప్యూటర్ సైన్స్) : **అర్హత :** కంప్యూటర్ సైన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ

**దరఖాస్తులు :** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

**చిరునామా :** ది హెడ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ యూనివర్సిటీ ఆఫ్ పుణె, గణేషకిన్డ్, పుణె - 411007

దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ: ఫిబ్రవరి 20, 2010

రాత పరీక్ష : **మార్చి 14, 2010**

వెబ్‌సైట్: http/ cs.unipune.emet.in



# కామెంట్



## అనుమతులు ఇవ్వవద్దు

ప్రైవేటు పాఠశాలల కు విచ్చలవిడిగా అనుమతులు ఇవ్వడంతో అనేక పాఠశాలలు వెలిశాయి. పాఠశా లలో కనీస సౌకర్యా లైన ఆటస్థలం, పక్కాభవనం, అర్హత గల ఉపాధ్యాయులు ఉన్నారా? లేరా? అన్న విషయాలను పట్టించుకోకుండా ప్రభుత్వ అధికారులు అనుమతులు ఇవ్వడంతో గల్లీకి ఒక పాఠశాలలు ఏర్పడ్డాయి. ఈ పాఠశాలల్లో పిల్లల మానసిక వికాసానికి కావలసిన సౌకర్యాలు ఏమీ ఉండకపోగా ఫీజులు మాత్రం దండిగా దండుకుంటున్నాయి. విద్యార్థులకు ఇతర వ్యాపకాలు ఏమీ లేకుండా కేవలం పుస్తకాలకు మాత్రమే పరిమితం చేస్తున్నాయి. ర్యాంకుల వేటలో పిల్లలను మానసికంగా, శారీరకంగా హింస్తున్నాయి. ఇకనుంచైనా పాఠశాలలకు అనుమతులు ఇచ్చే ముందు నియమ నిబంధ నల ప్రకారం ఇస్తే బాగుంటుంది.



**కోట శ్రీనివాస్, ఆదిలాబాద్ జిల్లా**

## ఫీజులపై నియంత్రణ ఉండాలి

ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు అనుమతి మంజూరు చేశాక వాటి గురించి పట్టించుకోవడం మానేసింది. అం దుకే ప్రైవేటు యాజమాన్యాలు వారికి ఇష్టం వచ్చిన రీతిలో ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. విద్యాశాఖ ఈ విషయంలో నామమాత్రపు పాత్రను పోషిస్తోంది. అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో మధ్యతరగతి వారు ఎటూ పాలుపోక, చేసేదిలేక ఉన్నంతలోనే పిల్లలకు తమస్థోమతకు మించి విద్యను అందిస్తున్నారు. ఈ పద్ధతిలో మార్పు రావాలి పాఠశాలలకు అనుమతులు ఇవ్వగానే సరికాదు. పాఠశాలల స్థాయిని బట్టి ప్రభుత్వమే ఫీజులను నిర్ణయించి వాటిపై నియంత్రణ ఉంటేనే పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకోగలుగుతారు.

**- కె.ఎల్లారెడ్డి, హిస్టరీ లెక్చరర్, అనంతపురం**

## ప్రభుత్వం బాధ్యత వహించాలి



చదువు ప్రతిఒక్కరు చదువుకోవాలి అంటే ప్రభుత్వం బాధ్యత వహించాలి. ప్రభుత్వ పాఠశాలల ద్వారా అందరికి విద్యను అందించడం సాధ్యంకాక ప్రైవే టు పాఠశాలలకు అను మతులను మంజూరు చేశాయి. దీంతో అనేక పాఠశాలలు గ్రామీణ ప్రాంతాల్లో కూడా వెలి శాయి. అదే సమయంలో ప్రభుత్వ పాఠశాల ల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడం, టీచర్లు సరిగా పాఠాలు చెప్పకుండా సొంత పనులను చేసుకో వడం, మారుమూల ప్రాంతాల విద్యార్థులకు రవాణా సౌకర్యాలను కల్పించకపోవడం ఇలా అనేక కారణాల వల్ల ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గుచూపుతున్నారు. ప్రభుత్వం కూడా తమ బాధ్యతను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికసదుపాయాలను కల్పిస్తే బాగుంటుంది.



**- కె.రాజు ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా**

## అధికార పరిధిలో ఉంచాలి

సాంకేతిక పరిజ్ఞా నంతో నిమిత్తం లేకుండా స్వల్ప పెట్టుబడి తో కేవలం నిర్వహణ సామర్థ్యంతో అనతి కాలంలోనే అత్యధిక లాభాలు సంపాదించే వ్యాపారరంగంగా నేడు విద్యారంగం మారింది ప్రభుత్వ అజమాయిషీలో ఉండాల్సిన విద్య ప్రైవేటు వ్యక్తుల చేతిలో చిక్కుకుంది. నిర్వ హణ పేరుతో వీరు అధికఫీజులను వసూలు చేస్తున్నారు. ప్రైవేటు విద్యాసంస్థలను చట్ట బద్ధ సంస్థల అధికార పరిధిలో ఉంచాలి. అప్పుడే విద్యకు విలువ వుంటుంది. గుర్తింపు లేని పాఠశాలలు ఉండవు. ఫీజుల్లో పారదర్శకత ఉంటుంది. అన్ని పాఠశాలల్లో ఫీజులు ఒకే విధంగా ఉంటాయి. అప్పుడు విద్య అందరికీ అందుతుంది.

**- ఆర్. సత్య, చిత్తూరు జిల్లా**

## చదువుకునే రోజులు రావాలి



చదువుకునే రోజులు పోయి చదువరుకొనే రోజులు వచ్చాయి. ప్రైవేటు పాఠశాలల మూలంగా ఈ దుస్థితి దాపురించింది. ఈ ఫీజులు మధ్యతరగతి కుటుంబాల జీవితాలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. అన్నం మానై నాసరే ఫీజులను చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అధునాతన సౌకర్యాలతో, అంతర్జాతీయ ప్రమాణాలతో ఏవిధంగా తీసిపోని విద్యను అందించడమే మా సంస్థ ధ్యేయమని ఊరిస్తూ, ప్రకటనలను గుప్పిస్తూ, ఫీజులో డిస్కౌంట్ అంటూ తల్లి దండ్రులను ఆకర్షిస్తున్నాయి. తీరా పాఠశాలలో చేర్పించాక దానికి ఫీజులు, ఈ ఫీజులు అంటూ లాగుతున్నాయి దీన్ని కట్టిచేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. కాని వీటిపై ఏ చర్యలు తీసుకోవడం లేదు. దీన్ని కట్టడిచేసి విద్యావ్యవస్థను ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

**- బిక్కనూరు రాజేశ్వర్, ఆదిలాబాద్ జిల్లా**

## అందరికీ విద్య అందాలి



ప్రైవేటు పాఠశాలల్లో పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారుతోంది. ప్రైవేటు యాజమాన్యాలు విద్యను అందించడం కన్నా ఫీజులను వసూలుచేయడంలోనే అధిక శ్రద్ధను కనబరుస్తున్నాయి. కనీస విద్యాప్రమాణాలు పాటించని స్కూళ్లు కూడా నెలకు రూ. వెయ్యి ఫీజుగా వసూలు చేస్తున్నా యి. అద్దె భవనాల్లో నడిపే చిన్న

ఈ శీర్షికలో విద్య, సామాజిక రంగాలకు సంబంధించి మేం ఎంపిక చేసిన అంశంపై మీ అభిప్రాయం రాయవలసి ఉంటుంది. అందులో ఉత్తమ అభిప్రాయాలను ప్రచురిస్తాం. మీ వ్యాఖ్యలు సూటిగా, స్పష్టంగా ఉండాలి.

## అంశం : ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత పాలన వ్యవస్థ

నిబంధనలు : మీ అభిప్రాయాలు 10 వాక్యాలలోపు ఉండాలి. మీ పాస్‌పోర్టు సైజు కలర్ ఫోటో తప్పనిసరిగా జతచేయాలి.
పూర్తి చిరునామా రాయాలి.

చిరునామా : 'కామెంట్, కెరీర్ డెస్క్,
వార్త తెలుగు జాతీయ దినపత్రిక, డోర్ నెం.396,
లోయర్ ట్యాంక్‌బండ్, హైదరాబాద్-500 080